## ఈనెల 10న కామ్రేడ్ బన్నిన మల్లయ్య 18వ వర్ధంతి

### సీపీఐ పార్టీ మండల కార్యదర్శి ఇరవాడ దేముడు

**విశాలాంధ్ర - కొయ్యూరు :** భారత కమ్యూనిస్టు పార్టీ నాయకుడు కామ్రేడ్ బన్నిన మల్లయ్య 18వ వర్ధంతిని ఈ నెల 10న కొత్తపల్లిలో నిర్వహించడం జరుగుతుందని మండల సీపీఐ పార్టీ కార్యదర్శి ఇరవాడ దేముడు తెలిపారు. సోమవారం స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ మండలంలో అంతాడ పంచాయతీ కొత్తపల్లి గ్రామంలో నిర్వహించే కామ్రేడ్ బన్నిన మల్లయ్య వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అల్లూరి జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ హాజరవుతున్నారని తెలిపారు. ఈ వర్ధంతి కార్య క్రమానికి మండలంలో గల పార్టీ నాయకులు కార్యకర్తలు సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొనాలని దేవుడు ఈ సందర్భంగా కోరారు.

# కాఫీ రైతులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలి

### దళారులను ఆశ్రయించి నష్ట నివారణ చేసుకుంటున్న కాఫీ రైతులు

### ఎర్ర బొమ్మల ఎంపీటీసీ సభ్యుడు సత్తిబాబు

**విశాలాంధ్ర - చింతపల్లి :** కాఫీ రైతులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని ఎర్ర బొమ్మల ఎంపీటీసీ సభ్యుడు సేగ్గే సత్తిబాబు అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మన్యంలో పండే కాఫీకి అంతర్జాతీయంగా గుర్తింపు ఉన్నప్పటికీ, ఈ ఏడాది మన్య ప్రాంతంలో కాఫీ దిగుబడి గణనీయంగా తగ్గిందన్నారు. దీనికి తోడు ఈ మధ్యకాలంలో వరుసగా వచ్చిన అల్పపీడన ప్రభావాల కారణంగా కురిసిన వర్షాలకు కాఫీ పంట పూర్తిగా రాలిపోయిందన్నారు. దీనివలన కూడా రైతుకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. కాఫీ పంటకు గిట్టుబాటు ధర చెల్లించి కొనుగోలు చేస్తామన్న పాడేరు ఐటీడీఏ, మ్యాక్స్ సంస్థలు కాఫీ పండ్ల ధర కిలో 44 రూపాయలుగా ప్రకటించి లైజన్ వర్కర్ల ద్వారా కొనుగోలు చేస్తున్నారన్నారు. అదే క్రమంలో దళారులు 50 రూపాయల నుంచి 55 రూపాయల వరకు కొనుగోలు చేస్తుండడంతో అంతంత మాత్రంగా కాఫీ దిగుబడి వచ్చిన కాఫీ రైతులు దళారులను ఆశ్రయించి కాఫీ పండ్లను అమ్ముకుంటున్నారన్నారు. పాడేరు ఐటిడిఏ ద్వారా మాత్రమే కాఫీ కొనుగోలు చేయాలని దళారులను నమ్మి కాఫీ రైతులు మోసపోవద్దని అధికారులు చెబుతున్నప్పటికీ, ఐటీడీఏ, మ్యాక్స్ సంస్థలు కాఫీ కొనుగోలు నిమిత్తం లైజన్ వర్కర్లను నియమించి కాఫీ కొనుగోలు చేస్తున్నప్పటికీ, అధిక ధర చెల్లించే దళారులను మాత్రమే కాఫీ రైతులు ఆశ్రయిస్తున్నారన్నారు., దీనివలన కాఫీ రైతులకు కొంత నష్ట నివారణ చేకూరే పరిస్థితి ఉందన్నారు. అదే ధరను ఐటిడిఏ, మ్యాక్స్ సంస్థలు చెల్లించి కొనుగోలు చేయాలని, లేనిపక్షంలో కాఫీ రైతులు లైసెన్ వర్కర్లకు కాఫీ పండ్లు అమ్మే పరిస్థితి ఉండదని దీనిని అధికారులు గుర్తించాలన్నారు. గిరిజనుల అభివృద్ధి కోసం ఏర్పాటైన పాడేరు ఐటిడిఏ, మ్యాక్స్ సంస్థలు గిరిజనులకు గిట్టుబాటు ధర చెల్లించి కాఫీ పండ్లు కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

## సేంద్రీయ ఉత్పత్తులు ఆరోగ్యదాయకం

**విశాలాంధ్ర - చింతపల్లి :** సేంద్రీయ ఉత్పత్తులు ఆరోగ్యదాయకమని స్థానిక ఉద్యాన పరిశోధనా స్థానం అధిపతి, శాస్త్రవేత్త చెట్టి బిందు అన్నారు. స్థానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానంలో సేంద్రీయ వ్యవసాయంపై జరుగుతున్న ఆరు రోజుల నైపుణ్య శిక్షణ కార్యక్రమంలో భాగంగా 5వ రోజు అయిన సోమవారం ఉద్యాన పరిశోధనా స్థానంలో సేంద్రియ వ్యవసాయ పద్ధతుల ద్వారా సాగవుతున్న వాణిజ్య పంటల సాగుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. జీ కే ఎం ఎస్ ప్రాజెక్టు రీసెర్చ్ అసోసియేట్ డాక్టర్ టి సునీల్ కుమార్ సమీకృత వ్యవసాయ పద్ధతులలో కలుపు యాజమాన్యంపై అవగాహన కల్పించారు. అనంతరము కార్యక్రమంలో పాల్గొన్న శిక్షకులు అందరూ ఉద్యానవన పరిశోధన స్థానాన్ని సందర్శించి వివిధ రకాల వాణిజ్య (మిరియాలు, అల్లము, పసుపు) పంటల రకాలను, మిరియాల ప్రవర్ధన పద్ధతులు, పసుపు, అల్లం సాగు పద్ధతులు, నిల్వ చేసుకునే విధానాలను ఆచర ణాత్మకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్త బాల హుస్సేన్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## మొదటిసారిగా ఆరోగ్యశ్రీ పంపిణీ

### రూ.10 లక్షల చెక్కును అందజేసిన కలెక్టర్

**విశాలాంధ్ర బ్యూరో - పాడేరు :** పాడేరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి చరిత్రలో మొట్ట మొదటిసారిగా ఆరోగ్యశ్రీ ఇన్సెంటివ్ ను సంబంధిత డాక్టర్లకు, నర్సులకు, ఎఎన్ఎం, పారా మెడికల్ సిబ్బంది, ఆయా, తోటీలకు అందజేయడం జరిగింది. సోమవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ రూ. పది లక్షల చెక్కును ఆసుపత్రి వైద్య పర్యవేక్షకురాలు డా.విశ్వ మిత్రకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ విభాగాన్ని ఎపివివిపి నుండి వైద్య విద్యకు మార్చిన అనంతరం ఈ ఏడాదిలో జమ అయిన రూ.పది లక్షలను ఆరోగ్య శ్రీ కింద చికిత్స పొందిన రోగులకు ప్రతి ఆసుపత్రి ఉద్యోగికి వారి వారి కేడర్ల ప్రకారం ప్రభుత్వ నిబంధనల మేరకు పంపిణీ చేయాలని ఆదేశించారు. అదే విధంగా పాడేరు ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఆరోగ్యశ్రీ ఇన్సెంటివ్‌ను అందించడంలో చొరవ తీసుకున్న డా. విశ్వ మిత్ర ను కలెక్టర్ అభినందించారు. ఇక ముందు కూడా ఆరోగ్యశ్రీ ఇన్సెంటివ్‌ను సంబంధిత డాక్టర్లకు, సిబ్బందికి పంపిణీ చేయాలని కలెక్టర్ సూచించారు.

## విశాలాంధ్ర క్యాలెండర్ రూపకల్పన అద్భుతం

### ప్రజా సమస్యల వెలికితీతలోనూ రాజీలేని పత్రిక విశాలాంధ్ర

### సర్కిల్ ఇన్స్పెక్టర్ వినోద్ బాబు

**విశాలాంధ్ర - చింతపల్లి :** ప్రజా సమస్యలను వెలికి తీసి వాటి పరిష్కారానికి కృషి చేయడంలోనే గాక, ప్రతి ఏటా క్యాలండర్ రూపకల్పనలోను విశాలాంధ్ర దినపత్రిక తన ప్రతిభను కనబరుస్తుందని స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ వినోద్ బాబు అన్నారు. విశాలాంధ్ర కోర్టు క్యాలెండర్ ను సిబ్బందితో కలిసి ఆయన సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలికి తీసి వాటి పరిష్కారంలో ముందుండే పత్రిక విశాలాంధ్ర అన్నారు. సుమారు ఏడుపదులకు పైగా చరిత్ర కలిగిన ఈ పత్రిక అటు వార్తల ప్రింటింగ్ లోను, ఇటు క్యాలెండర్ల రూపకల్పన లోను తనదైన శైలిలో ముందుకు దూసుకుపోతుందన్నారు. నిజాలను నిర్భయంగా వెలికి తీయగలిగిన పత్రికగా విశాలాంధ్ర దినపత్రికకు నాడు, నేడు, ఎన్నడు మంచి గుర్తింపు ఉంటుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి, జీకే వీధి విశాలాంధ్ర పాత్రికేయులు షేక్ ఖాసిం వల్లి, గబులంగి హనుమంతరావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## జమాల్ ఖాన్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం

**విశాలాంధ్ర - కూనవరం :** ఇటీవల కూనవరంలో మృతి చెందిన రెండు కుటుంబాలకు ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ ట్రస్టు ద్వారా ఆర్థిక సాయం అందజేశారు. చేపల బజార్‌కు చెందిన ఉటుకూరు నాగేశ్వరరావు కొండరాజు రమణ ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాలకు చెరొక మూడు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు కోనవరం సర్పంచ్ తెలుగు దేశం అరకు పార్లమెంటు నియోజక వర్గ బాధ్యులు ఎడవల్లి భాస్కరరావు తెదేపా మండల అధ్యక్షుడు బరపాటి ప్రకాష్ ఎస్కే షరీఫ్ పారి సోమయ్య చెలికాని ఉమా ఎడ్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## కోరపల్లిలో సజావుగా పీసా ఎన్నికలు

**విశాలాంధ్ర - జికే వీధి :** మండలంలోని రింతాడ పంచాయితీ పరిధిలో వనసలోద్ది,కాకరపాడు మర్రిపాలెం, కాకరపాడు, కొరపల్లి, అరటి చెట్లవీధి, గోడిచింత గ్రామాలకు సంబంధించి కొరపల్లిలో నిర్వహించిన పీసా కమిటీ ఎన్నికలలో ఏకగ్రీవంగా ఉప అధ్యక్షులుగా కొయ్యం ఇమ్మానుయేలు, కార్యదర్శిగా గెమ్మెలి ఏసుబాబు ఇద్దరినీ ఏకగ్రీవంగా ఆరు గ్రామస్తుల ప్రజలు ఎన్నుకోవడం జరిగింది. గ్రామ ప్రజలు మమ్మల్ని ఎంతో నమ్మకంతో ఏకగ్రీవంగా గెలిపించినందుకు వారి మన్ననలు పొందేలా నిర్వహిస్తామని ఎన్నికైన వారు ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు. ఈ ఎన్నికల్లో ఎన్నికల అధికారి పంచాయితీ సర్పంచ్ ఉపసర్పంచ్ సచివాలయం సిబంది కూటమి నాయకులు పాల్గున్నారు.

## ఎర్లీ చైల్డ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ కార్యక్రమం

### సీడీపీఓ పి.విజయకుమారి

**విశాలాంధ్ర - కొయ్యూరు :** ప్రతి నెల 5వ తేదీన ప్రతి అంగన్వాడీ కేంద్రంలో ఈసిసిఈ దే నిర్వహిస్తున్నట్లు కొయ్యూరు ఐసిడిఎస్ సిడిపిఓవి విజయ కుమారి తెలిపారు దాదాపు 150 కేంద్రాల్లో ఈసిసి దే కార్యక్రమాలు చేయటం అయిందని సీడీపీఓ పి. విజయకుమారి తెలిపారు.నేడు మిగిలిన కేంద్రాలైన కించవాని పాలెం మరియు సింగవరం లోనూ కండక్ట్ చేయటం అయిందన్నారు.ప్రతి ప్రీస్కూల్ పిల్లల తల్లులు గ్రామస్తులు హాజరు అయ్యారన్నారు.ప్రీస్కూల్ పిల్లలకు కేంద్రంలో సిలబస్ ప్రకారం నంబరు కాన్సెప్ట్ గురించి తెలియజేయటం కోసం పిల్లల తోనే కూరగాయల మార్కెట్, కూరగాయల ధరలు పలికించటం జరిగింది. దీనికి కారణం నంబరు కాన్సెప్ట్ ని తెలియజేయటం కోసం ఈ విధం గా ప్రతి నెల ఒక కాన్సెప్ట్ రైమ్స్ అన్ని కూడా పిల్లలకు నేర్పించటం జరుగుతుంది అని తెలిపారు.

## ప్రారంభమైన వాలీబాల్ టోర్నమెంట్

**విశాలాంధ్ర - రాజవొమ్మంగి :** ఈ నెల 12వ తారీకున స్వామి వివేకానంద జయంతి సందర్భంగా మండలంలో యువజన క్రాంతి ఉత్సవ కమిటీ సభ్యులు సోమవారం వాలిబాల్ టోర్నమెంట్‌ని ప్రారంభించారు, ఈ టోర్నమెంట్ లబ్బర్తి పంచాయి నెల్లిమెట్ల గ్రామంలో జరుగుతున్నట్లు యువజన క్రాంతి అధ్యక్షుడు తాము సూరిబాబు తెలిపారు. ఈ టోర్నమెంట్ 6వ తారీకు నుండి 11వ తారీకు వరకు జరుగుతాయాని, 32 జట్లు టోర్నమెంట్‌లో పాల్గొంటున్నాయని తెలిపారు. విజేతలకు 12వ తారీకున బహుమతులు అందజేస్తామని తెలిపారు.

## మరణాలపై మెడికల్ అధ్యయన బృందం

**విశాలాంధ్ర - అనంతగిరి :** మండలం ఎగువశోభ పంచాయితీ పరిధిలో పొర్నపాడొర్ గ్రామంలో శిశు మరణాలపై మెడికల్ అధ్యయన బృందం సోమవారం గ్రామంలో పర్యటించి వారి యొక్క స్థితి గతులను పరిశీలిస్తూ గడిచిన 2 సంవత్సరాల కాలంలో 14 మంది శిశువులు మరణించారు.ఈ విషయంపై కలెక్టర్ గారికి పిర్యాదు చేయడంతో అధ్యయన బృందం పర్యటించి పరిశీలించారు. జిల్లా డి.ఎమ్.ఎండ్.హెచ్.ఓ.శ్రీ జమల్ భాషా, అరకు ఏరియా ఆసుపత్రి చిన్న పిల్లలా నిపుణులు డాక్టర్ హరి, డాక్టర్ బాలాజీ, అనంతగిరి పి.హెచ్.సి డాక్టర్ జ్ఞానేశ్వరి తో పాటు ఈ పర్యటనలో అనంతగిరి జడ్పిటిసి దీసరి గంగరాజు, ఎగువశోభ సర్పంచ్ కొర్ర.సింహాద్రి, వార్డు మెంబర్స్ ప్రసాద్, మద్దు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నీలకంఠాపురంలో తేదేపా సభ్యత్వ నమోదు

**విశాలాంధ్ర - కురుపాం :** మండలం లోని నీలకంఠా పురం పంచాయతీ లో తెలుగు దేశం పార్టి సభ్యత్వ నమోదు కార్యక్రమం సోమవారం చేపట్టింది. ఈ సందర్భంగా మండల కన్వీనర్ కెవి కొండయ్య ,మాజీ ఎంపీపీ జివి రమణమూర్తి ల ఆధ్వర్యంలో జుంబిరి, మామిడి మాను గూడ ,నాయుడు గూడ ,ధర్మలక్ష్మీ పురం నీలకంఠా వురం గ్రామాల్లో నుంచి పదుల సంఖ్యలో సభ్యత్వం రెన్యువల్ చేసుకోగా, సుమారు 150 మంది నూతన సభ్యత్వం తీసుకున్నారు. ఎల్లప్పుడూ తెలుగు దేశం పార్టి కార్యకర్తలు కు అండగా ఉంటుందని కేవలం వందరూపాయలు చెల్లించి సభ్యత్వం తీసుకున్న వారికి ఐదు లక్షల రూపాయల ప్రమాదభీమా ఇవ్వడం జరుగుతుందని, పిల్లలు విద్య కు సహాయం చేస్తుందని అన్నారు.

# డోలి మోతలు ఉండకూడదు : మంత్రి గుమ్మడి సంధ్యారాణి

**విశాలాంధ్ర - సాలూరు :** గిరిజన ప్రాంతాల్లో డోలి మోతలు ఉండకూడదని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మాత్యులు గుమ్మడి సంధ్యా రాణి అన్నారు. సోమవారం సాలూరు మండలం తోణాం పంచాయతీ లో ఆరు లక్షలతో స్థానిక తంగుడు గోవింద రాజు ఇంటినుండి వారణాశి చిన మల్లేశ్వరరావు ఇంటి వరకు నిర్మించిన సీసీ రోడ్డును మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గిరిజన ప్రజలపై అభిమానంతో నియోజక వర్గానికి అధిక మొత్తంలో నిధులు మంజూరు చేస్తున్నారని ఆమె అన్నారు. గత అయిదు సంవత్సరాల నుండి ఎక్కడా రోడ్ల నిర్మాణం చేపట్ట లేదన్నారు. గత ప్రభుత్వ పరిపాలన అంతా శిలాఫలకాలకే పరిమితం అయ్యిందని పేర్కొన్నారు. రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయలేదని, ఎవరైనా గుత్తేదారుడు రోడ్డు వేసాడంటే, వారికీ డబ్బులు ఇవ్వలేదని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తూ, గిరిజన సంక్షేమానికి కట్టుబడి ఉందని ఆమె పేర్కొన్నారు. ఆగష్టులో గ్రామ సభ, సెప్టెంబర్ నెలలో పల్లె పండుగ కార్యక్రమం చేపట్టి వంద రోజులు పూర్తి కాకుండానే వంద రోడ్ల నిర్మాణం పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవం చేసుకోవడం ఆనందాన్ని ఇస్తోందని మంత్రి తెలిపారు. సాలూరు మండలంలో 52 రోడ్ల నిర్మాణంలో కొన్ని త్వరలో పూర్తి చేయాలని గుత్తేదారులను ఆదేశించారు. 18 రోడ్ల నిర్మాణానికి రూ: 54 లక్షలతో నిర్మించడం జరిగిందన్నారు. పాచిపెంటలో 27 రోడ్ల నిర్మాణం పూర్తి చేయడం జరిగిందని, మక్కువ మండలంలో 35, మెంటాడ మండలంలో 22 రోడ్ల నిర్మాణం పూర్తి అయిందన్నారు. గ్రామాల్లో రోడ్డు సదుపాయం లేక పిల్లలు, పెద్దలు ఇబ్బందులు పడుతున్నారని, అందువల్ల సీసీ రోడ్ల నిర్మాణంలో గ్రామాలకు ప్రాధాన్యత ఇస్తామని మంత్రి తెలిపారు. వంద రోజుల్లో వంద రోడ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న ఘనత నియోజకవర్గంలోని ప్రతీ ఒక్కరి సహకారం వల్లే సాధ్యం అయిందని పేర్కొన్నారు. జనసేన నాయుడు తమ మెట్టవలస గ్రామానికి స్కూల్ కావాలని మంత్రిని కోరగా, వారం పది రోజుల్లో స్కూల్ నిర్మాణం పనులు మొదలు పెడతామని మంత్రి హామీ ఇచ్చారు. వైద్యం అందక గిరిజన ప్రజలు ఎవరు బాధ పడకూడదనే లక్ష్యంలో పని చేస్తున్నామని అన్నారు. సాలూరు నియోజకవర్గంలో ఎక్కడా స్కూల్ లేని గ్రామం ఉండకుండా ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రతీ గ్రామానికి త్రాగు నీరుకి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. రాబోయే సంవత్సరంలోగా ప్రతీ సమస్యకు పరిష్కారం చూపిస్తామని మంత్రి వివరించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఆముదాల.పరమేష్, మండల పరిషత్ ఎటి పార్వతీ, పంచాయతీ రాజ్ శాఖ డిఇ చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## 'తల్లికి వందనం' అమలు చేయాలి

**విశాలాంధ - మక్కువ :** మన్యం జిల్లా మక్కువ మండలంలో కాశీ పట్నం గ్రామంలో ఏఐఎస్ఎఫ్ సహాయక కార్యదర్శి కెఎం హరికృష్ణ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న 3428 కోట్లు ఫీజు రీయింబర్స్మెంట్ మరియు తల్లికి వందనం పథకం అమలు చేయాలని అన్నారు. అలాగే మక్కువ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు. మామిడిపల్లిలో గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల పనులు ప్రారంభించి త్వరగా పూర్తి చేయాలని కోరారు.అలాగే గిరిజన విద్యార్థులు మరణాలపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు.త్వరగా ఏఎన్ఎం పోస్టులు భర్తీ చెయ్యాలి అని డిమెండ్ చేశారు. మక్కువ కేంద్రంలో గిరిజన ఆశ్రమం పాఠశాల ఏర్పాటు చేయాలని కోరారు. పార్వతీపురం జిల్లాలో ట్రైబల్ యూనివర్సిటీ మెడికల్ కాలేజ్ మరియు ఇంజనీరింగ్ కాలేజ్ త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు శంకర్రావు, మనీ, వికాస్, రాకేష్ పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్ నిర్మాణానికి స్థలపరిశీలన చేసిన ఎమ్మెల్యే

**విశాలాంధ్ర - కురుపాం :** రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల కడుపు నింపేందుకు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ ను రాష్ట్ర విప్, కురుపాం ఎమ్మెల్యే అభ్యర్థన మేరకు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీచేసింది. కురుపాంలో అందరికీ అందుబాటులో ఉండే స్థలాన్ని అన్నా క్యాంటీన్ నిర్మాణానికి సోమవారం రాష్ట్ర విప్, ఎమ్మెల్యే తోయక జగధీశ్వరి ఎంపీడీవో ఉమామహేశ్వరి, తెలుగు యువత అధికార ప్రతినిధి కోలా రంజిత్ కుమార్‌తో కలసి స్థల పరిశీలించారు. మండల పరిషత్ కార్యాలయంకి సంబంధించిన ఖాళీ స్థలం గతంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కు కేటాయించిన దానిలో ఐదు సెంట్లు కేటాయింపు చేయాలని తహశీల్దార్ రమణమ్మ కు ఫోన్ లో కోరారు. మండల పరిషత్ నుంచి ఆమోదించడానికి జడ్పీ సిఈఓ తో సంభాషించారు. స్థల కేటాయింపు ప్రక్రియ పూర్తి అయిన వెంటనే నిర్మాణ పనులు ప్రారంభం జరుగుతాయని అన్నారు. అన్నా క్యాంటీన్ ఏర్పాటు అయితే వివిధ గిరిజన ప్రాంతాల్లో నుంచి పనులు పై వచ్చే గిరిజనులకు కేవలం ఐదు రూపాయలు కే రుచికరమైన భోజనం లభిస్తుందని, ఎవరూ ఆకలితో మధ్యాహ్నం ఉండాల్సిన పనే ఉండదన్నారు. ఈఓఆర్డీ రమేష్ బాబు, తెదేపా, చందక రామకృష్ణ పాల్గొన్నారు.

## రక్తదానం చేయండి వేరొకరికి ప్రాణ దాతలుగా నిలవండి

**విశాలాంధ్ర - పాలకొండ :** ప్రతి ఒక్కరు రక్తదానం చేయండి వేరొకరికి ప్రాణదాతలుగా నిలవడి ఏరియా ఆసుపత్రి వైద్యులు సూపర్‌అంటేడ్ జి, నాగభూషణ రావు పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఏరియా ఆసుపత్రిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో స్థానిక చిన్నపిల్లల వైద్యులు జే రవీంద్ర కుమార్ అందరికీ ఆదర్శవంతంగా ముందుండి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రక్తదానం చేయండి వేరొకరికి ప్రాణదాతలుగా ఉండి ఆదర్శప్రాయంగా నిలవాలని ఆకాంక్షించారు ఆయనతోపాటు రెడ్ క్రాస్ సభ్యులు పెంకి చైతన్య కుమార్, ఏరియా ఆసుపత్రి వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమం ప్రభుత్వ ధ్యేయం : గుమ్మడి సంధారాణి

**విశాలాంధ్ర - మక్కువ :** మన్యం జిల్లా మక్కువ మండలంలో కాశీ పట్నం గ్రామంలో మంత్రివర్యులు గుమ్మిడి సంధ్యారాణి, సాలూరు నియోజకవర్గ ప్రజలకు అభివృద్ధి అందించేలా మరో కొత్త అడుగు వేస్తున్నారు. నెల 6వ తేదీ ఉదయం 10:00 గంటలకు మక్కువ మండలం కాశీపట్నంలో రోడ్ల ప్రారంభోత్సవం మంత్రివర్యులు గుమ్మిడి సంధ్యారాణి ఆధ్వర్యంలో సాలూరు నియోజకవర్గంలోని 100 సీసీ రోడ్ల ప్రారంభోత్సవం చేస్తున్న మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మండలాల వారీగా రోడ్డు వివరాలు మక్కువ- 35 మంత్రి సంధ్యారాణి ఈరోజు ఉదయం 10:00 గంటలకు మక్కువ మండలం కాశీపట్నం (35 సీసీ రోడ్లుప్రభుత్వం కృషి ఈ ఆరు నెలల కంటే తక్కువ వ్యవధిలోనే సీసీ రోడ్లు, బీటి రోడ్లు నిర్మించడం ద్వారా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు మంత్రివర్యులు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రోత్సాహంతో సాలూరు నియోజక వర్గంలోని గ్రామాల్లో పర్యావరణ స్నేహపూర్వక రహదారులను నిర్మించడం జరిగింది అని మంత్రి తెలియజేశారు. గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి గ్రామసభల ద్వారా ప్రజల అంగీకారంతో రోడ్లకు ప్రతిపాదనలు చేశామని మంత్రి తెలిపారు

**ప్రాథమిక సదుపాయాలు :** విద్య, వైద్యం, త్రాగునీరు, సాగునీరు, రోడ్ల అభివృద్ధి. మంత్రి సంధ్యారాణి రహదారి సౌకర్యం లేక ఇబ్బంది పడిన ప్రజలకు ఈ రోడ్లు కొత్త దిశను చూపిస్తుందని మంత్రి గుమ్మడి సంధ్యారాణి తెలిపారు.ఈ కూటమి ప్రభుత్వానికే ఈ రకమైన అభివృద్ధి సాధ్యం అని మంత్రి తెలియజేశారు. సాలూరు నియోజకవర్గంలోని ప్రజల సంక్షేమం నా ధ్యేయం అని మంత్రి వ్యాఖ్యానించారు. ప్రజల ఆశీర్వాదం, మద్దతు ఈ అభివృద్ధికి పునాది అని మంత్రి తెలిపారు. మంత్రి సంధ్యారాణి 35 రోడ్లు పూర్తి చేయండి ఇంకా రోడ్లు కావాలంటే నన్ను అడగండి గ్రామాలు అభివృద్ధి చేయండి మంత్రి తెలిపారు కాశీపట్నం కేజీబీ పాఠశాలకి గుమ్మడి సంధ్యారాణి సందర్శించారు మంత్రి విద్యార్థులతో కలిసి కూర్చొని ఎలా చదువుతున్నారు అని అడిగి తెలుసుకుని మిడ్డి మేల్ వెళ్లి పౌష్టిక ఆహారం తనిఖీ చేశారు. గుడ్లు చిన్న సైజులు ఉన్నాయని మంత్రి గుమ్మడి సంధ్యారాణి కాంట్రాక్టర్‌కి చెప్పండి లేదంటే వేరే కాంట్రాక్ట్‌కి ఇచ్చేద్దాం అని చెప్పారు కార్యక్రమంలో మక్కువ మండల అధ్యక్షులు గుళ్ల వేణుగోపాల్ నాయుడు ఎంపీటీసీ కోట జయమ్మ డాక్టర్ మల్లేశ్వరరావు దాసరి కేశవ రావు పట్నాన శ్రీనివాసరావు తీళ్ల పోలినాయుడు కన్నం నాయుడు గొంగాడ భూషణ్ రావు కాశి నాయుడు 21 పంచాయతీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్‌కు 121 అర్జీలు

**విశాలాంధ్ర - పార్వతీపురం/బెలగాం :** పిజిఆర్ఎస్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) కార్యక్రమానికి 121 వినతులు అందాయి. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్ శోబిక, సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, డిఆర్ఓ కె. హేమలత, కెఆర్ఆర్సి ప్రత్యేక ఉప కలెక్టర్ పి. ధర్మచంద్రారెడ్డి భాగస్వాములై ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల సమస్యలను సావధానంగా విని, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పనిచేసి, త్వరితగతిన పరిష్క రించాలన్నారు. ప్రతీ అర్జీకి అర్థవంతమైన సమాధానం ఇవ్వాలని, అర్జీలను ఆడిటింగ్ చేస్తామన్నారు.

## ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ :** మున్సి పాలిటీలో వృత్తి కోర్సులకు ఉచితంగా నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇస్తుందని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరాజు తెలిపారు. శిక్షణ కోసం జనవరి 8వ తేదీన దరఖాస్తు చేసుకో వాలన్నారు.

## ప్రధాన మంత్రి సభను విజయవంతం చేయండి

### ఎమ్మెల్యే విజయ్ చంద్ర

**విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ :** దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈ నెల 8వ తేదీన విశాఖపట్నంలో ఆంధ్ర యూనివర్సిటీ మైదానంలో నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి సమావేశంలో మండల, క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇంచార్జిలు ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే బోనెల. విజయచంద్ర సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విభజన హామీ అయిన విశాఖ రైల్వే జోన్ కు సంబంధించిన శంకుస్థాపన, విశాఖ మెట్రో జోన్ కు మరియు అనకాపల్లిలో ఫార్మా సిటీ తదితర ప్రాజెక్ట్ లకు ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారు శంకుస్థాపన చేయుచున్న సందర్భంగా ఈ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ మన పార్వతీపురం నియోజకవర్గం తరపున పార్వతీపురం పట్టణం మరియు అన్ని గ్రామాలు, నుండి 2000 భారీ సంఖ్యలో కూటమి పార్టీల శ్రేణులు, ప్రజలు పెద్దసంఖ్యలో హాజరయ్యేలా చూడాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల, క్లస్టర్,యూనిట్ ఇంచార్జిలు మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్లను పాడు చేస్తున్న దమ్ము ట్రాక్టర్లపై చర్యలు చేపట్టాలి

**విశాలాంధ్ర - దేవీపట్నం :** అసలే రోడ్లకు గోతులు పడితే పట్టించు కొనే నాథుడే లేని రోజుల్లో వ్యవసాయ పనులకు వాడే పుల్లీ ట్రాక్టర్లు ఏకంగా రోడ్లకు గీతలు పెట్టుకుంటూ పోతుంటే పట్టించుకోని పరిస్థితి దేవీపట్నం మండలంలో చోటుచేసుకొంది. మండలంలోని ఇందు కూరు పంచాయితీ పెద భీం పల్లి చెరువు గట్టు మీద సోమవారం నడుపుడూ కన్పించింది. ఏళ్ల తరబడి అధ్వాన్నమైన రోడ్డులో వాహన దారులు నానావస్థలు పడగా గతేడాది ఏ దేవుడు ప్రజలు మొర ఆలకించాడో గోకవరం -పోతవరం రోడ్డు కు మోక్షం కలిగి పక్కా రోడ్డు వేశారు. వేసిన కొన్నా ళ్ళకే పగుళ్ళు అక్క డక్కడా ఏర్పడగా రకాలు వేసి మమ అన్పించారు. కోట్లు రూపా యలు కాంట్రాక్టర్ కు ముట్టగా నాణ్యత లేకుండా వేసాం అన్పించారు సదరు కాంట్రాక్టర్. ఈ లోగా వ్యవసాయ సీజన్ లో రోడ్లు బాగుంటే ఎలా అంటూ పుల్లీ ట్రాక్టర్లతో మేమున్నాం అంటూ ఇదిగో ఇలా తిరుగు తున్నాయి. ప్రజా ప్రయోజనాలు దృశ్యా ఇటువంటి వాటిపై చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## మెగా జాబ్ మేళాకు విశేష స్పందన

### ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యురాలు డాక్టర్ విజయభారతి

**విశాలాంధ్ర - చింతపల్లి :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన వచ్చిందని ఆ కళాశాల ప్రధానా చార్యురాలు డాక్టర్ ఎం.విజయభారతి అన్నారు. జీకే కంపెనీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఆ కళాశాల ప్రధానాచార్యురాలు విజయభారతి పర్యవేక్షణలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ మెగా జాబ్ మేళాలో 262 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. ఈ సంద ర్భంగా కళాశాల ప్రధానాచార్యురాలు విజయభారతి మాట్లాడుతూ మంగళ, బుధవారాల్లోనూ ఈ జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని, నిరుద్యోగులు ఎవరైనా అవకాశం ఉంటే జాబ్ మేళాలో పాల్గొని సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. తమిళనాడుకు జీకే కంపెనీ ఆధ్వర్యంలో ఫోక్స్ కాన్ టాటా ఎలక్ట్రానిక్స్, మదర్ సన్. సుమీ. కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో కంపెనీ డైరెక్టర్. ఎం గంగరాజు, టి.సుధాకర్, ధనుంజయ్. వి ఏ రాజు, ఎన్. శ్యాం కుమార్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు. డాక్టర్ ఎం శ్రీనివాస్ పాత్రుడు. డాక్టర్ రమణ. డాక్టర్ కెజియా, కే సంతోషి, కే లీల పావని, రవీంద్ర నాయక్,. జి జగదీష్ బాబు, టి జగత్ రాయి, పి సతీష్, ఈశ్వర్, పూర్ణ, శ్రీను, రవి, నాగేంద్ర, వి రమణ, ప్రకాష్, నాగేశ్వరరావు, ఇతర అధ్యాపకులు, సిబ్బంది, అధిక సంఖ్యలో విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## లిఫ్ట్ ఇరిగేషన్ స్కిమ్‌నకు విద్యుత్ ఇవ్వాలి

**విశాలాంధ్ర - మక్కువ :** మండలంలో చెక్కవలస వద్ద 1990 లో లిఫ్ట్ ఇరిగేషన్ స్కింపెట్టారని దానికి కరెంట్ ఇవ్వాలనీ సిపిఎం జిల్లా కార్యదర్శి కొల్లి గంగు నాయుడు డిమాండ్ చేసారు ఈ సందర్భంగా కలక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు ఆయన మాట్లాడుతూ చెక్కవలస లో గిరిజనుల భూములు కు 300 ఎకరాలు కు సాగు నీరు అందించడానికి ఏర్పాటు చేసిన ప్రభుత్వాలు కరెంట్ ట్రాన్స్ ఫారం ప్రారంభించిన వెంటనే కాలిపోయిన ఇంత వరకు పట్టించు కాలేదని సాగు నీటి ప్రాజెక్టులు వేల కోట్లు రూపాయిల కర్చు చేస్తూన్న ప్రభుత్వము గిరిజనుల కు 300 ఎకరాలు కు సాగు నీరు అందించే లిఫ్ట్ ఇరిగేషన్ ను నిర్లక్ష్యం చేయటం అంటే గిరిజనుల పై ప్రేమ ఎంత వుందో అర్థం అవుతుంది అని అన్నారు ఇప్పటికైనా కలక్టర్ గారు స్పందించి చెక్క వలస లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ కు విద్యుట్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేసి గిరిజనుల భూములు కు నీరు అందించాలని డిమాండు చేశారు లేక పోతే భవిష్యత్ లో గిరిజనులను కదిలించి ఆందోళన చేస్తామని అన్నారు ఈ కార్యక్రమం లో గిరిజన సంఘము నాయుకులు టి. ప్రభాకర్ పాల్గోన్నారు అనంతరము. ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వారికి వినతి పత్రం అందజేశారు పిఓ గారు సమస్య ను పరిస్కిరిస్తామని హామీ ఇచ్చారు.

## సర్వసభ్య సమావేశంలో సమస్యలు వెల్లువ




**విశాలాంధ్ర - వి.ఆర్.పురం :** అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలోని రేఖ పల్లి ఎంపీడీవో సమావేశం హాలులో సోమవారం మండల పరిషత్ సమా వేశం ఎంపీపీ కారం లక్ష్మీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీపీ కారం. లక్ష్మి జడ్పిటిసి వల్ల. రంగారెడ్డి మాట్లాడుతూ వరదల వల్ల రహదారులు పాడై ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన వారు పట్టించుకోవట్లేదని తక్షణమే వరదల వల్ల పాడైపోయిన రహదారులు విద్యుత్తి లైన్లు సమస్యలను తక్షణమే పూర్తిచేయాలని ప్రజలుకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదని వారు అన్నారు. వరదల సమస్యలపై మాట్లాడుతున్న సర్పంచ్ పులి సంతోష్ కుమార్ ప్రతి సంవత్సరం వచ్చే వరదలకు అన్నవరం లో లెవెల్ బ్రిడ్జి వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు గురవుతున్నారని కొన్ని సంవత్సరాలుగా బస్సు తిరగలేని పరిస్థితి ఏర్పడిందని ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే అధికారులు దృష్టి సాదించి ఐ లెవెల్ బ్రిడ్జి పూర్తి చేయాలని శుద్ధగూడెం నుంచి తమ్మాయిపేట వరకు, రహదారి వెంటనే పూర్తి చేయాలని రహదారి వల్ల వరదలు వచ్చిన కొంతమేరకు ప్రజలకు రేఖ పల్లికి వచ్చేవారిఅవసరాల కోసం రావడానికి అవకాశం ఉంటుందని, ఆర్ అండ్ ఆర్ సర్వే అయిపోయి మృతి చెందిన వారి నామిని ఉన్న వాళ్లకు ప్యాకేజ్ ఇవ్వాలని, కుందులూరు నుంచి తులసిపాక వరకు రహదారి వేయాలని ,విద్యుత్తు లైన్ వేయాలని అధికారులను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు సర్పంచులు పూనం. సరోజినీ, వేట్టి. లక్ష్మి, సవలం. మారయ్య, సోడి. నరసమ్మ, ఎంపీటీసీ బంధం విజయలక్ష్మి, రాజపేట ఎంపీటీసీ, తాసిల్దార్ సరస్వతి, ఎంపీడీవో శశిభూషణ్ రావు, సెక్రటరీలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్దేశించిన కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేయండి

**విశాలాంధ్ర - చింతపల్లి :** జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేశ్ కుమార్ ఆదేశాల మేరకు వివిధ అంశాలపై పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో యూఎస్‌వి శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ంలో ఈ కేవైసీ, ఎన్‌పిసిఐ, జియో ట్యాగింగ్, కమ్యూనిటీ ఎసెట్స్, ఏపీ ఈ సర్వీస్ అమౌంట్, పిఆర్ వన్ యాప్, స్వర్ణ పంచాయతీ, టీఎంఎఫ్ పాఠశాల పారిశుద్ధ్యం మరియు పర్యవేక్షణ, ఉద్యోగుల ఆన్లైన్ అటెండెన్స్, మిస్సింగ్ సిటీజన్ మరియు ఎంప్లాయిస్ తదితర అంశాలపై పంచాయతీల వారీగా సమీక్ష చేసి వాటన్నింటినీ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్, వెల్ఫేర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## సబ్సిడీలను గిరిజనులు సద్వినియోగం చేసుకోండి

**విశాలాంధ్ర - దేవీపట్నం :** రైతులకు మేలు కలిగేలా ఉపాధి హామీ పథకం ద్వారా ప్రభుత్వం సబ్సిడీ పై అందించే జీడిమామిడి సాగుకు అవసరమయ్యే క్రిమిసంహారిక మందులను సద్వినియోగం చేసుకోవాలని ఉపాధి హామీ పథకం అసిస్టెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ లక్ష్మినారాయణ సూచించారు. సోమవారం దేవీపట్నం మండలం ఇందుకూరుపేట లోని ఎన్ ఆర్ ఈ జి ఎస్ కార్యాలయం లో జరిగిన కార్యక్రమం లో జీడిమామిడి మొక్కలకు వేపనూనె, మైక్రో ఫుడ్, 19:19:19 వంటి క్రిమి సంహారిక మందులు వాడకం ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ మూడు ప్రోడక్ట్ లను ప్రభుత్వం రూ 1750 కే అందిస్తుండగా అందిస్తుండగా వీటి వల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు. అనంతరం ఎంపిడిఓ రత్నకుమారి మాట్లాడుతూ ఉపాధి హామీ ద్వారా సుమారు 295 మంది రైతులకు సిరిగిందల పాడు లోని వ్యవసాయ విశ్వ విద్యాలయం ద్వారా అందించే క్రిమిసంహారిక మందులు రైతులకు దోహద పడాలని ఆకాంక్షించారు. అనంతరం మండల జనసేన పార్టీ అధ్యక్షులు శారపు వెంకట రాయుడు మాట్లాడుతూ ఈ రోజుల్లో రైతులకు పెట్టుబడులకు తగిన దిగుబడి రావటం లేదని తక్కువ పెట్టుబడితో ఎక్కువ రాబడి వచ్చేలా రైతుకు ప్రయోజనం కలిగేలా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మండల టిడిపి అధ్యక్షులు మరిశెట్ల వెంకటేశ్వరరావు వైసిపీ ఎంపిటిసి తుర్రం జగదీశ్ దొర రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వంద రోజులలో వెయ్యి అబద్ధాలు : వైస్ ఎంపీపీ రెడ్డి సురేష్

**విశాలాంధ్ర - సాలూరు :** నియోజకవర్గం లో 100 రోజులలో 100 రోడ్లు పేరిట కూటమి ప్రభుత్వం ప్రారంభిస్తున్న రోడ్లన్ని గత ప్రభుత్వం హయాంలో అప్పటి ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర కృషితో మంజూరు అయినవే తప్ప ప్రస్తుత మంత్రి మంజూరు చేయలేదని వైస్ ఎంపిపి రెడ్డి సురేష్ అన్నారు. కూటమి ప్రభుత్వం వంద రోజులలో వెయ్యి అబద్ధాలు ఆడినట్లు పరిపాలనలో ఋజువు అవుతందన్నారు. సోమవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఒకటి రెండు బిటి రోడ్లు తప్ప సీసీ రోడ్లను మంజూరు చేయలేదన్నారు.గత ప్రభుత్వం లో ఉపాధిహామీ పథకంలో భాగంగా మంజూరైన రోడ్లను కోటి ఇరవై లక్షలతో కొన్ని పంచాయతీలలో పూర్తి చేశామన్నారు. మిగిలిన పనులును ఎన్నికల కోడ్ కారణంగా తాము ప్రారంభించలేక పోయామన్నారు. ఆయా రోడ్లను ఇప్పుడు పూర్తిచేసి నిధులు కూటమి ప్రభుత్వం మంజూరు చేసినట్లు తెదేపా నాయకులు గొప్పలు చెప్పుకోవడం తగదన్నారు.వాస్తవాలను వక్రీకరించి ప్రజలను తప్పుద్రోవ పట్టించడం సరికాదన్నారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు సర్పంచ్‌లు మోహన్, లక్ష్మణరావు, అప్పారు, ఎంపిటీసీ గెమ్మెల సుబ్బారావు పాల్గొన్నారు.

## ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

**విశాలాంధ్ర - మక్కువ :** మండలంలో చెముడు గ్రామంలో బొంగు రాజేశ్వరి చెముడు సర్పంచ్ మరియు బొంగు భీమేశ్వర రావు వైఎస్ ఆర్సిపి నాయకులు ఆధ్వర్యంలో కాలువలు పారిశుద్ధ్య పనులు వేగంగా గత ఐదు రోజులు పట్టి పనులు కొనసాగుతున్నాయి. గ్రామంలో పండగ సందర్భంగా గ్రామంలో అన్ని వీధులు పేరుకుపోయిన కాలువల్లో చెత్త ను తొలగిస్తున్నారు.

## పలు చోట్ల గ్రామ సదస్సులు

**విశాలాంధ్ర - మోతుగూడెం :** అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతూరు మండలం, కొత్తపల్లి గ్రామ పంచాయతీకి చెందిన గొందిగూడెం, వేములరాయి, నెలకోట గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగినది. ఈ గ్రామ సభకు కొత్తపల్లి గ్రామ సర్పంచ్, శ్రీమతి చోడి తిరుపతమ్మ , తహసీల్దార్ యస్. చిరంజీవి బాబు, ఆర్.ఐ ఎమ్.విగ్నేష్, గ్రామ రెవిన్యూ అధికారులు కె రాజయ్య, కె. వెంకటేశ్వర్లు, ఏ. నాగరాజు గ్రామ సర్వేయర్లు ఎమ్ భద్రయ్య, వి.ఆర్.ఏ వేణులు గౌతమ్, బాలరాం సుబ్బారావు మరియు మెడికల్ డిపార్ట్మెంట్ కిషోర్ కుమార్ ఒప్తలమిక్ ఆఫీసర్, ఆశ వర్కర్ సిబ్బంది గ్రామ సభలకు హాజరు అయ్యినారు. ఇందులో భూమి సంబంధిత సమస్యల అనగా, ఆన్లైన్ నమోదు కొరకు, పట్టా మార్పుల కొరకు, భూమి సర్వే కొరకు, విస్తీర్ణం తప్పులు, కొత్తగా పాస్ పుస్తకం కొరకు దరఖాస్తులు తీసుకోవటం జరిగినది, రెవిన్యూ దరఖాస్తులు. 15 వచ్చాయి. మెడికల్ సంబంధించి 17 మంది చెకప్ చేయించుకున్నారు.

## గ్రామ అభివృద్ధికి శ్రమిస్తాం

**విశాలాంధ్ర - దుబ్రిగూడ :** గ్రామం అభివృద్ధి కొరకు శక్తికి మించి శ్రమిస్తామని, నూతనంగా ఎన్నుకోబడిన పీసా కమిటీ ఉపాధ్యక్షులు తుడుము. శంక రావు, కార్యదర్శి మండ్యా గురు. సింహాద్రి అన్నారు. ఈ సందర్భంగా వారు స్థానిక విలే కరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో గ్రామ అభివృద్ధి పూర్తిగా కుంటు పడిందని, నేడు కూటమి ప్రభుత్వం ఏర్పడి రాష్ట్రంతో పాటు మారుమూల గ్రామాల అభివృద్ధి కొరకు పీసా కమిటీలు నిర్వ హిం చాలని ప్రభుత్వం చట్టం అమలు చేయడంతో ప్రతి గ్రామంలో అభివృద్ధి కొరకు కమిటీలు నిర్వహిస్తున్నారని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ఉన్న సమస్యలన్నీ కూడా నేటి కూటమి ప్రభుత్వం ద్వారా గ్రామ సమస్యలన్నీ పరిష్కరించే దిశగా కృషి చేస్తామన్నారు. గ్రామంలో ఎటువంటి సమస్యలు ఉన్న తక్షణమే తెలియపరచాలని అలాగే సమ స్యలన్నీ కూడా పరిష్క రించేందుకు మాసక్తికి మించి కృషి చేస్తామని వారు చెప్పారు.

## బీజేపీ మండల కమిటీ అధ్యక్షురాలుగా నీలాలమ్మ ఎన్నిక

**విశాలాంధ్ర - గంగవరం :** గంగ వరం బీజేపీ మండల నూతన అధ్యక్షు రాలుగా పుట్టపల్లి చిన్న నీలాలమ్మను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని పార్టీ జిల్లా ఎన్నికల అధికారి పుట్ట గంగయ్య తెలి పారు. కేంద్రం ప్రభుత్వం మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడం వలన గంగ వరం మండలం మహిళలకు రిజర్వేషన్ కల్పించామన్నారు. గంగవరం మండల బీజేపీ బూతు అధ్యక్షులు సీనియర్ నాయ కులు సహకారంతో పుట్టపల్లి చిన్న నీలాలమ్మకు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరి గిందన్నారు. ఈ ఎన్నికకు జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు, అసెంబ్లీ కన్వీనర్ ఇక బుల్లి కొండల దొర, పార్లమెంట్ కన్వీనర్ బీ వీ భారతి, జిల్లా ప్రధాన కార్యదర్శి సోల్ల బొజ్జి రెడ్డి, జిల్లా కార్యదర్శి స్వప్న కుమారి, సీనియర్ నాయకులు వెంకటేశ్వర దొర, మేడిశెట్టి సూర్యచంద్ర, రమేష్ పాల్గొన్నారు.

## గంజాయి నిర్మూలనకు అన్ని ప్రభుత్వ శాఖలు సమిష్టి కృషి

**విశాలాంధ్ర బ్యూరో - పాడేరు :** జిల్లాలో గంజాయి సాగు నిర్మూలించాల్సిన బాధ్యత అందరి పైన ఉందని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. గంజాయిని సమూలంగా రూపుమాపడానికి అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో గంజాయి నిర్మూలనపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి సాగు నిర్మూలించిన గ్రామాలను అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. గంజాయి సాగు విడిచిపెట్టిన రైతులకు ప్రత్యామ్నాయ పంటలు, ఉద్యానవన తోటలు అందిస్తామని పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ అటవీ శాఖ ఉద్యానవన శాఖ, విద్యాశాఖ, గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న గంజాయి నిర్మూలన కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. నిరుద్యోగ గిరిజన యువతకు స్వయం ఉపాధి పథకాలు ఏర్పాటు చేయదానికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వం అందిస్తున్న స్వయం ఉపాధి పథకాలను మంజూరు చేస్తామని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా గంజాయి నిర్మూలన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. వీఆర్వోలు సచివాలయం సిబ్బంది గంజాయి సాగుపై ప్రత్యేక దృష్టి పెట్టి నివారణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. గంజాయి సాగును చూసి చూడనట్టు వదిలివేస్తే జిల్లాకు చెడ్డ పేరు వస్తుందని పేర్కొన్నారు. ఈగల్ (ఎలైట్ యాంటీ నార్కోటిక్ గ్రూప్ ఫర్ లా ఎన్ఫోర్స్మెంట్ గ్రూప్) ఐ. జీ ఆకే రవి కృష్ణ మాట్లాడుతూ పెదబయలు మండలం పాతకోట గ్రామంలో ఎనిమిది ఎకరాల్లో గంజాయి (సోమవారం)తోటలను ధ్వంసం చేసామని పేర్కొన్నారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు గంజాయి సాగు , రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ప్రశాంతంగా పెసా కమిటీ ఎన్నికలు



**విశాలాంధ్ర - కొయ్యూరు :** టీడీపీ, బిజెపి, జనసేన, వైసిపి అనే బేధం లేకుండా, గ్రామాభివృద్ధికై ఏకతాటిపైకి రావాలని భావించిన నాయకులు ఏకాభిప్రాయంతో పెసా ఎన్నికలను ఏకగ్రీవం చేశారు. జిసిసి మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్, ఎంపీపీ బడుగు రమేష్ బాబు నేతృత్వంలో ఇరు పార్టీల నేతలు బి. శివరామరాజు, సర్పంచ్ త్రినాధ్ మూర్తి పడాల్, కోసూరి రాంబాబు, ఆగూరు రాంబాబు తదితర ఇరుపార్టీ నేతలు కలిసి తుమ్మల బంధ, మంప ఎన్నికలను ఏకగ్రీవంగా ముగించారు. మంపలో సాగిన రామకృష్ణ వైస్ ప్రెసిడెంట్‌గా, ఇంగువ అనంతలక్ష్మి కార్యదర్శిగా, తుమ్మలబందలో ఆగూరు సత్తిబాబు వైస్ ప్రెసిడెంట్‌గా, గడుతూరి కొండబాబు కార్యదర్శిగా ఎంపిక అయ్యారు ఇక కొయ్యూరులో ఎన్నిక అనివార్యమవగా వైస్ ప్రెసిడెంట్ గా వీరయ్య దొర, వసపరి బుజ్జిబాబు కార్యదర్శిగా ఎన్నికయ్యారు. కాగా కొయ్యూరులో అనిసెట్టి చిరంజీవి, సర్పంచ్ మాకాడ బాలరాజు, ఎంపీటీసీ మల్లికార్జున్, తోటదొరబాబు, మేడిబోయిన సత్తిబాబు మేడిబోయిన చిన్న, బూర్గులయ్య, మొట్టడం అశోక్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కొండ గోకిరిలో ఎన్నిక నిర్వహించగా, వైసీపీ మద్దతు దారులకు 236 కు 236 ఓట్లురాగా, టిడిపికి ఒక్క ఓటు రాలేదు. వైస్ ప్రెసిడెంట్ గా పల్లి సత్యనారాయణ, కార్యదర్శిగా మడకం గోపి ఎన్నికయ్యారు. ఇక తులబాడలో ఆదివాసి గిరిజన సంఘంనుండి వైస్ ప్రెసిడెంట్ గా కిల్లో శంకర్, కార్యదర్శిగా గెమ్మెలి రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శరభన్నపాలెంలో ఉపాధ్యక్షులుగా శేఖర్, కార్యదర్శిగా గేమ్మెల రమణ ఎన్నిక కాగా మారుమూల బూదరాళ్లలో కోరం లేక వాయిదా వేస్తున్నట్టు ఎన్నికల అధికారి ప్రకటించారు.ఆయా కమిటీల నిర్వహణ లో పలువురు టీడీపీ, వైసిపిబీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## పరిహారం వడ్డీ వ్యాపారుల పాలు.. లబో దిబోమంటున్న గిరిజనం

**విశాలాంధ్ర - దేవీపట్నం :** పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు లో సర్వం కోల్పోయి పొట్ట చేత పట్టి ప్రభుత్వం ఇకు ్ర పూర్తి చేయక బ్రతుకుతెరువు లేక అందిన కాడల్లా అప్పులు చేసి పొట్ట పోసుకుంటున్న సమయంలో అప్పులు కోసం వెదుకుతున్న గిరిజనులకు వడ్డీ వ్యాపారులు కన్పించారు. తమ కష్టాలు తీర్చుకొనేందుకు కొంత అప్పుగా తీసుకున్నారు. తర్వాత పరిణామాలు గుర్తించని గిరిజనులు కాల్వ కింద నుంచి వడ్డీ వ్యాపారాలు చేసే రెడ్డులు వద్ద కొంత సొమ్ము ను తీసుకుంటూ కష్టాలు తీరటమే కావాలనుకున్నారు అభం శుభం తెలియని గిరిజనులు. ఆపదలు తీరుతున్నాయి అనుకున్నారే తప్ప తర్వాత దీని వల్ల వచ్చే కష్టాలు ను వాళ్ళు గుర్తించ లేదు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల బ్యాంకు అకౌంట్ లలో డబ్బులు పడిందే తరువు సదరు అప్పిచ్చిన రెడ్డులు అమాయక గిరిజనుల పీకలపై బాకులు పెట్టి వారి అకౌంట్ లలో ఉన్న అమౌంట్ మొత్తం చక్ర వడ్డీ బారు వడ్డీ పేరుతో మొత్తం ఖాతా నుంచి లాగేస్తున్న వైనాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. దేవిపట్నం మండలం లో 44 గ్రామాల నిర్వసితులలో కొంత మంది జీవనాధార నిమిత్తం మైధాన ప్రాంతాల నుండి వచ్చే రెడ్డిల వద్ద అప్పుగా కొంత డబ్బు తీసుకున్నామని,మాకు నష్ట పరిహారం వచ్చిన వెంటనే చెల్లిస్తామని ఒప్పందం కుదుర్చుకున్నామని శిరసం గోవింద్ అను ఆసామి అవసర నిమిత్తం లక్ష డబ్బై వేల రూపాయలు రామకృష్ణ రెడ్డి (రాజమండ్రి) వద్ద తీసుకోగా దానికి గాను చక్ర వడ్డీల పేరు తో తన వద్ద నుండి ఐదు లక్ష రూపాయలు నా బ్యాంక్ ఖాతా నుంచి అబద్ధపు మాటలు చెప్పి డబ్బును రామకృష్ణ రెడ్డి ఖాతాకు ట్రాన్ఫర్ చేయించుకున్నారని నిర్వాసిత గిరిజనుడు కన్నీటి పర్యంతమయ్యాడు. నన్ను బెదిరించి బ్యాంక్ కు తీసుకుని వెళ్లి సంతకం పెట్టించి నా ఖాతా నుంచి డబ్బును వారి ఖాతాకు ట్రాన్ఫర్ చేసుకున్నారని అదేంటి అని అడగగా నాదగ్గర రెండు లక్షల రూపాయలు వున్నాయి. నాకు బ్యాంక్ అకౌంట్ లో డబ్బులు కావాలి అని 5లక్షల రూపాయలను రాస్తున్న అని చెప్పి రెండు లక్షలు ఇవ్వకుండా వెళ్ళిపోయారన్నారు. తీసుకున్న 1,70,000/-రూపాయలు కు లెక్కలు కట్టి చూసుకుందాం అని ఎవరితో చెప్పుకుంటావో చెప్పుకో అని బెదిరిస్తున్నారన్నారు.కావునా అధికారులు ఈ విషయం పై నాకు న్యాయం చేయవలసిందిగా శిరసం గోవింద్ ఆవేదన వ్యక్తం చేసాడు .రామకృష్ణ రెడ్డి ద్వారా దేవీపట్నం మండలం లో ఉన్న గిరిజన నిర్వాసితులు చాలా మంది అన్యాయం అయ్యారని జనసేన మండల అధ్యక్షుడు చారపు వెంకట్రాయుడు వద్దకు వెళ్లి తమ గోడును వెళ్ళబొచ్చుకున్నారు.అధిక వడ్డీల రూపం లో గిరిజనుల నుండి డబ్బులు వసూళ్లు చేస్తున్న వాళ్లపై సోమవారం రంపచోడవరం లో జరిగిన గ్రీవెన్స్ సెల్ అధికారుల జనసేన నాయకులు శారపు వెంకట రాయుడు భాదితులకు భరోసా ఇస్తూనే సోమవారం ఐటీడీఏ గ్రీవెన్స్ వద్దకు తీసుకుని వెళ్ళి సబ్ కలెక్టర్ కల్ప శ్రీ కి విషయాన్ని తెలియజేసారు.వెంటనే స్పందించిన సబ్ కలెక్టర్ అధిక వడ్డీల రూపం గిరిజనుల వద్ద నుండి వసూళ్లు చేస్తున్న వారి పై తప్పకుండా చర్యలు చేపడతామన్నారు.

## ఘనంగా ముగిసిన తోంకోట జాతర

**విశాలాంధ్ర - హుకుంపేట :** అనంతగిరి అరకు మండలాల సరిహద్దు గ్రామామైన తొమ్ కోట జాతర ఘనంగా ముగిసింది. ఆదివారం నుండి ప్రారంభమై సోమవారం వరకు ప్రత్యేక పూజలుతో ముగిసింది. ఏజెన్సీ ప్రాంతాల నుండి కాకుండా మైదాన ప్రాంతాల నుంచి మరియు ఒడిశా రాష్ట్రాల నుంచి కూడా భక్తులు వచ్చి తమ మొక్కులు తీర్చుకున్నారు. కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా అమ్మవారు వెలసి ఉండగా మరోవైపు భైరవమూర్తి నేనున్నానంటూ భక్తులకు ఎల్లప్పుడూ కంటికి రెప్పలా కాపాడుకుంటూ భక్తుల గుండెల్లో ప్రత్యేక స్థానం తోముకోట దేవాలయంకి ఉంది. సోమవారం అర్ధరాత్రి నుండి వెన్నుపోతు జంతు బలి ఇవ్వడంతో ప్రారంభమై భక్తులు సోమవారం రోజంతా మేకలు కోళ్లు, జంతువులను బలి ఇస్తూ రోజంతా విందు భోజనాలతో ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేస్తూ తమ భక్తి భావాలు చాటుకుంటారు. చుట్టూ పర్వతాల మధ్య ఎత్తైన రాతి గుట్టలు, చూపరులను ఆ కట్టుకునే జలపాతాలు చూడటానికి రెండు కళ్ళు సరిపోవు.ఎటువంటి రవాణా సౌకర్యం లేని ప్రాంతంలో తోముకోట అమ్మవారి వెలిసి భక్తుల పాలిట కొంగు బంగారంలా కాపాడుకుంటూ భక్తుల హృదయాలలో వెలిసింది. తొమ్ కోట ఆలయానికి సందర్శించి అమ్మవారిని ఒక్కసారి వేడుకుంటే ఎటువంటి సమస్య అయినా ఇట్టే తీరుతుందని గిరిజనులకు అపారమైన నమ్మకం. ఎత్తైన కొండల సైతం లెక్కచేయకుండా మెక్కులు తీర్చుకుంటున్నారు.

## ఐటీడీఏ గ్రీవెన్స్ సెల్‌కు దరఖాస్తుల వెల్లువ

**విశాలాంధ్ర - రంపచోడవరం :** ప్రతి సోమవారం ప్రజా సమస్యలు పరిస్కారం కోరుతూ ఐటిడిఏ సమావేశపు హాల్ లో నిర్వహించే ప్రజా దర్బారు కు ఏజెన్సీ నలు మూలల నుంచి వచ్చిన ప్రజలు నుంచి అధికారులు దరఖాస్తులను స్వీకరించి కొన్ని సమస్యలు వెంటనే పరిష్కరించి మరికొన్ని సమస్యలకు సంబంధించిన దరఖా స్తులను పరిష్కార మార్గాల అన్వేషించి సమస్యలు పరిష్కారం కొరకు సంబంధిత అధికారులకు పంపడం జరుగుతుందని రంపచోడవరము ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఐటిడిఎ సమావేశపు హాలులో వివిధ శాఖలకు సంబం ధించిన అధికారులతో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం రంపచోడవరం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ కె ఆర్ కల్ప శ్రీ, నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ కట్టా సింహాచలం మాట్లాడుతూ ఈవారం 50 దరఖాస్తులు రావడం జరిగిందని ఆయన తెలిపారు. దేవీపట్టణ మండలంలోని దామనపల్లి గ్రామంలో 11 మంది గిరిజనేతరులకు

ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కి సంబంధించిన గృహాలు గోకవరం గ్రామంలో ఏర్పాటు చేయాలని ఉప్పలపాటి కృపావరం, మాగర బోయిన సూర్యచంద్రరావు, మేడపాటి రాంబాబు దరఖాస్తు సమర్పించారు. రంపచోడవరం మండలం కాకివాడ గ్రామంలోని మహిళలకు పచ్చళ్ళు తయారుచేసి మార్కెట్కు పంపుటకు ట్రైకర్ ద్వారా పది లక్షల రూపాయలు లోను మంజూరు చేయాలని ఝాన్సీ రాణి, తొండ భారతి, ఒంటి కుల రామలక్ష్మి దరఖాస్తు సమర్పించారు. రంపచోడవరం మండలం పోలవరం గ్రామంలో 48/4 గల భూమి సర్వే చేసి హద్దులు చూపించాలని ఈక. బాపనమ్మ, ముర్రం పోతురాజు దరఖాస్తు సమర్పించారు. మారేడుమిల్లి మండలం సున్నంపాడు పంచాయతీలోని తుర్రూరు రామనవలస గ్రామాలకు సుమారు 7 కిలోమీటర్లకు బిటి రోడ్డు వేయాలని కృష్ణారెడ్డి, టీ. చెన్నారెడ్డి తో పాటు ఆయా గ్రామాలకు సంబంధించిన గిరిజనులు ప్రాజెక్ట్ అధికారి వారికి, సబ్ కలెక్టర్ వారికి ప్రత్యేకంగా దరఖాస్తు సమర్పించారు. ఈకార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎ. విజయశాంతి, డీఈవో వై.మల్లేశ్వరరావు, ఏరియా ఆసుపత్రి ఆర్ఎం డాక్టర్ వెంకట ఇందిరా, ఎడియం హెచ్ ఓ జి. శిరీష, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఐ. శ్రీనివాసరావు, సుబ్బయ్య, గాబ్రియేలు, రవికుమార్, డిఎల్‌డిఓ కోటేశ్వరరావు, తాసిల్దార్ రామకృష్ణ, ఎంపీడీవో యస్. శ్రీనివాసరావు దొర, సిడిపిఓ సంధ్యారాణి, డిప్యూటీ తాసిల్దార్లు శ్రీధర్, స్వామి, రవీంద్రబాబు, త్రిమూర్తులు,పి హెచ్ ఓ చిట్టిబాబు, పిఏఓ ఎల్ రాంబాబు, ఏడిఏలు కె.సావిత్రి, ఉపాధి హామీ పథకం ఎపిడి జి. శ్రీనివాస రావు, వెలుగు ఏపీడి దేగలయ్య, ఏఎస్ఓవిజయ భాస్కర్,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, మల్లికార్జునరావు,సాయి సతీష్, పి.వెంకటరమణ, శివ, ఏ ఈ సత్య నారాయణ, ఆచారి, డిడి ఆఫీస్ సూపర్డెంట్ బి.కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రిలో రక్త నిల్వల కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ

**విశాలాంధ్ర - పాలకొండ :** పాలకొండ ఏరియా ఆసుపత్రిలో నూతనంగా రక్త నిల్వల కేంద్రాన్ని సోమవారం ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ప్రభుత్వ ఆసుపత్రులకు మౌలిక వసతులు కల్పించడంలో ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తుందని అలాగే రోగులకు చికిత్స అందిం చడంలో పెను మార్పులు తీసుకువస్తుందని ఆ నేపథ్యంలోనే పాలకొండలో రక్త నిల్వల కేంద్రం నూతనంగా ప్రారంభించడం ఆనందదాయకమని ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు ఈ కేంద్రాన్ని ప్రారంభించడంలో స్థానిక వైద్యులు చూపించిన చొరవ అభినందనీయమని ప్రధానంగా ఏరియా ఆసుపత్రి సూపరింటెండ్,జి నాగభూషణరావు కృషి అభినందనీయమని ప్రశంసించారు ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ బొమ్మాళి భాను నగర పంచాయతీ చైర్పర్సన్ పల్లి ప్రతాపరావు వైస్ ఎంపీపీ అనిల్ ప్రముఖ వైద్యులు రెడ్ క్రాస్ సభ్యులు డాక్టర్ కే చిరంజీవి చిన్నపిల్లల వైద్యులు జే రవీంద్ర కుమార్, రెడ్ క్రాస్ సభ్యులు పెంకి చైతన్య కుమార్ సుమారు 50 మంది రక్తదాతలు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశికి ఏర్పాట్లు

**విశాలాంధ్ర - వి.ఆర్.పురం :** అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలోని రెండవ భద్రాద్రిగా పేరుగాంచిన శ్రీరామగిరి పంచాయతీలో గల శ్రీరామ గిరి గ్రామంలోని శ్రీరాముని ముఖ దర్శనం తొమ్మిదవ తేదీన జరిగే ముక్కోటి వైకుంఠ ఏకాదశి సందర్భంగా సోమవారం ఆలయ ప్రాంగణం స్థానాలు గట్టు వెళ్లే మెట్లు చుట్టుపక్కల పొదలను శుభ్రం చేపిస్తున్న సర్పంచ్ పులి సంతోష్ కుమార్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్నానాల గట్టు పరిశుభ్రత నిర్వహించారు ఈ సందర్భంగా. వారు మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి రోజున ప్రజలు అధిక సంఖ్యలో దర్శనానికి వస్తారని వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందు జాగ్రత్త సరిగా ఈ పనులు ప్రారంభించామని. గుడి ఇరుపక్కల స్థానాలు గట్టు మెట్లు పేరకపోయిన మట్టిని తొలగిస్తూ భక్తులు స్థానాలు ఆచరించి దర్శించుకోవడానికి అనుకూలంగా ఉంటుందని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయ కులు పంకు సత్తిబాబు, కె. సత్య నారాయణ, శాఖ కార్యదర్శి ఆత్మకూర్. కాంతారావు, నాగేశ్వరరావు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, భక్తులు, ఆలయ కమిట పాల్గొన్నారు.

## అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తి వివరాలు తెలపండి

**విశాలాంధ్ర - జికె వీధి :** మండలంలోని వంచుల పంచాయితీ కొత్తపాలెం గ్రామం వెళ్లే రహదారిలో ఆదివారం మద్యం మత్తులో పడిపోయి ఉన్న వ్యక్తిని పలువురు గమనించి గూడెం కొత్త వీధి పోలీసులకు సమాచారం అందించగా పోలీసు వారు గుర్తు తెలియని వ్యక్తిని చింతపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి చేర్పించి వైద్య పరీక్షలు చేయిస్తున్నారు. ఇతనిని బంధువులు లేదా ఎవరికైనా తెలిస్తే గుర్తించి సమాచారం తెలుపగలరని గూడెం కొత్త వీధి సీఐ వరప్రసాద్, ఎస్ఐ అప్పలసూరి తెలిపారు.

## ప్రజలకు అండగా పీసా చట్టం

**విశాలాంధ్ర - కురుపాం :** గిరిజన ప్రాంతాల్లో ప్రజలకు అండగా పీసా చట్టం ఉండనుందని పీసా అధ్యక్షుడు, నీలకంఠా పురం సర్పంచ్ అడ్డాకుల మన్మథ రావు అన్నారు. సోమవారం కురుపాం మండలంలోని నీలకంఠాపురం పంచాయతీ సర్పంచ్ అడ్డాకుల మన్మథరావు అధ్యక్షునిగా పిసా ఉపాధ్యక్షులు కార్యదర్శులు ఎన్నుకోబడినవి ధర్మలక్ష్మి పురం గ్రామం మరియు జుంబిరి గ్రామంలో పీసా ఎన్నికలు నిర్వహించారు. దీనికి పిసా ఉపా ధ్యక్షులుగా మరియు కార్యదర్శులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన ఎల్లప్పుడూ ప్రజలతో ఉండి ప్రతి ఒక్క ఏ సమస్యలైనా ముందుండి సమస్యలను పరిష్కరించి బిడ్డిక రామారావు ధర్మ లక్ష్మీపురం ఉపాధ్యక్షులు విజయ్ చింతమను గూడ ఉపాధ్యక్షులు ఎన్నుకోబడిన వారు మరియు కార్యదర్శులుగా బిడ్డిక నరేష్, ఎంపీటీసీ బిడ్డకు రాజేశ్వరి హాజరవడం జరిగింది